# పండగ

సరజాడ శోభారాణిదేవి

కిటికీ దగ్గర నిలబడిన నేను మావారి కోసం ఎదురుచూస్తున్నాను. రోజూ సాయంత్రం ఇలా ఎదురుచూడడం నా అలవాటు. పిల్లలిద్దరూ ఆటలకిపోతారు. వంటపూర్తిచేసి ఇలావచ్చి నిలబడుతూ వుంటాను.

కేరళ రాష్ట్రం చాలాఅందమైనది. ఎక్కడ చూసినా చెట్లూ, చేమలూవుండి ఏపెద్దనగరంలో ఉన్నా, ప్రకృతికి ఆలవాలమైన పల్లెలలో ఉన్నట్లే అనిపిస్తుంది. చెట్టులేని ఇంటిని ఇప్పటిదాకా నేను చూడలేదు. టీ ఎస్టేటులు, జలపాతాలు, పచ్చటి వంటచేలు ఇవి కేరళ సౌందర్యానికి ప్రతీకలైతే కష్టించి పనిచేయడం ఇక్కడి ప్రజల మంచి అలవాటుగా నేను గుర్తించాను. కొచ్చిన్‌కి మేమొచ్చి ఎనిమిదేళ్ళయింది. 'అయ్యో ఆంధ్రాకి దూరమైపోయామే' అని అప్పట్లో మేము చాలా బాధపడినా ఇప్పుడు బాగా అలవాటైపోయింది. పిల్లలకి శెలవలని వేసంగిలో ఆంధ్ర రాష్ట్రంలోకి అడుగు పెడితేమాత్రం ఇక తిరిగి కేరళకి పోబుద్ధికాదు.

పనసపళ్ళ చెట్లని బాగామగ్గినట్లున్నాయి. కమ్మటి వాసన వస్తోంది. 'తరువుకు కాయ భారమా, కని పెంచే తల్లికి పిల్ల భార' మాఅన్న పాట గుర్తొచ్చింది ఆ చెట్టునుచూస్తే! అంత పెద్ద కాయలని అన్నిటిని ఆచెట్టు మోస్తోంది. నన్ను పట్టించుకోవడంలేదు నువ్వు అన్నట్లుగా అసహనంగా కదిలాయి కొబ్బరిచెట్టు ఆకులు.

"వసూ! వసూ!" హడావిడిగా వచ్చి పిలిచారు మావారు.

"ఏమిటండీ ఈ హడావిడి?" అడిగాను ఆయన బ్యాగ్‌ని అందుకుని పక్కన పెడుతూ.

"నీకు స్వీట్ న్యూస్ చెబితే నాకేమిస్తావు"

"తియ్యటి పనసతొనలు చటుక్కున తెచ్చి మీ నోట్లో పెడతాను."

"అంతేనా?" కళ్ళు అదోలాపెట్టి మూతి సున్నాలా చుట్టి అడిగారు

నాకు నవ్వొచ్చినా కోపాన్ని తెచ్చిపెట్టుకుంటూ "అంతకంటె మరేదీ ఇచ్చేదిలేదు. ఇచ్చినా పుచ్చుకునే వయసు మీకు దాటిపోతోంది" అన్నాను అక్కడక్కడ చోటు చేసుకుంటున్న ఆయన తెల్లవెంట్రుకలని కొద్దిగా లాగుతూ.

"ఇది మరీ బాగుందోయ్. పిల్లలు పుట్టారని జుట్టు తెల్లబడుతోందని మన కోరికలని చంపుకుంటామా? కొన్ని కొన్ని దేశాలలో అయితే నాది పెళ్ళీడు తెలుసా?"

'తనకిది పెళ్ళీడు' అంటే నాకు వచ్చేటంత నవ్వొచ్చింది. 'అసలు మనలని మన సాంప్రదాయాలు, ఆచారాలు ఆగకంగా తయారు చేసాయేమో ఒకవయసు వాళ్ళని పెళ్ళికొడుకులుగా, మరో వయసు వాళ్ళని తండ్రులుగా ఊహించుకోవడమన్నది మన రక్తంలోనే జీర్ణించుకుపోయిందేమో!'

"ఇంతకీ ఇది వింటావా వినవా?"

"చెప్పండి మహాశయా! విననని ఎవరన్నారు?"

"మనకి అంటే మహారాజశ్రీ విద్యాభూషణ్ గారికి, మీ భాషలో చెప్పాలంటే వసుధాదేవిగారి పతిదేవుడుగారికి తెలుగుతల్లి ఒడిలో చోటు దొరికింది."

"సరిగ్గాచెప్పండి!" అర్థమయ్యీ కానట్లున్న నేను అడిగాను.

"హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ అయింది వసూ!"

నా చెవులకి వీనులవిందైన సంగీతం వింటున్నట్లనిపించింది. కళ్ళముందర కలలపుంగంగా ఎన్నో రమణీయమైన దృశ్యాలు కదలాడుతున్నాయి.

ఆ రోజునుండీ నా ఆనందానికి అంతులేదు. పిల్లలు మాత్రం తమ స్నేహితులని, ఆ వానెన ఊరుని వదిలిరావాలే అని ఒకటే గునుస్తున్నారు.

ఎలాగయితేనేం మేము వెళ్ళేరోజు రానే వచ్చింది.

ఇరుగుపొరుగులదగ్గర శెలవుతీసుకున్నాము చాందినీ, చేతన్‌లయితే ఒకటే ఏడుపు. వాళ్ళదరినీ దగ్గరికి తీసుకుంటూ ఆ ఇంటినుండి వీడ్కోలు తీసుకుంటూ వెనక్కి తిరిగి చూసాను.

నేను పిల్లల్లా సాకిన నా పూలమొక్కలు, పొదలు, చెట్లు అన్నీ 'మమ్మల్ని వదిలిపోతావా?' అని ప్రశ్నిస్తున్నట్లనిపించింది.

నా కళ్ళు మసకబారాయి. మనిషికీ, మొక్కలకీ గల బాంధవ్యం నాలాంటి భావాలున్న మరో వ్యక్తికి తెలియాలే కానీ ప్రతీ వ్యక్తికీ తెలియదేమో!

రైలెక్కగానే నాకు తెలియకుండానే దానిని గురించి మరచిపోయాను. హైదరాబాదులోనే నా పుట్టుక, బాల్యం, విద్యాభ్యాసం జరిగాయి. అవి నా మనసులోచేరి నన్ను తీయటి తలపులలోకి తీసుకుపోయాయి. బాల్యజ్ఞాపకాలు, తొలియవ్వనపు జ్ఞాపకాలు ఎంత తియ్యగా ఉంటాయి!

చాలా లాంగ్ జర్నీ చేసి, కష్టాలుపడి సుఖా

రైలెక్కగానే నాకు తెలియకుండానే దానిని గురించి మరచిపోయాను
హైదరాబాదులోనే నా పుట్టుక, బాల్యం, విద్యాభ్యాసం జరిగాయి. అవి
నా మనసులోచేరి నన్ను తీయటి తలపులలోకి తీసుకుపోయాయి
బాల్యజ్ఞాపకాలు. తొలియవ్వనపు జ్ఞాపకాలు ఎంత తియ్యగా ఉంటాయి!




లను చవి చూసినట్లుగా మన తెలుగు రాష్ట్రపు రాజధానిి చేరాము.

అన్నయ్యా వాళ్ళు స్టేషనుకి వచ్చారు. ఆఫీసువాళ్ళు కూడా వచ్చారు.

"బాగున్నావేవసూ?" ఆప్యాయంగా అడిగాడు అన్నయ్య.

తల ఊపుతూ "ఇల్లెక్కడ చూసావురా అన్నా?" అని అడిగాను.

"మా ఇంటి దగ్గరేనే! కలిసి ఉన్నట్లుంటుంది దగ్గరలో అయితే! అదీగాక ఇక్కడ ఇంటి అద్దెలు కొద్దిగా తక్కువ కదా!" అన్నాడు.

"అద్దెల సంగతి అటుంచి ఇద్దరం దగ్గర దగ్గర ఉంటున్నామంటే అంతకంటే సంతోషకర విషయం ఇంకొకటి ఉంటుందా?" అన్నాను సంతోషంగా.

"నేనూ అదే అనా ను" అంది మల్లె పువ్వులా స్వచ్ఛంగా నవ్వుతూ వదిన, అది మా వదిన ప్రత్యేకత!

"ఏరా బాగున్నావా?" అని అడుగుతూ అన్నయ్య ఏకైక పుత్రరత్నమైన రాహుల్ భుజం తట్టాను, ఏమా కామాటే చెప్పాలి. వాడు నిజంగా రత్నమే! వాడి ప్రవర్తన, మంచితనం, ఏకాగ్రత చదువు మీదగల ఆసక్తి ఈ కాలపు పిల్లల్లో చాలా అరుదని నేను ఢంకా కొట్టి అంటాను

"బాపేరి వీడేమిటి వదినా మనలని మించి అరే అన్నయ్యంతె పోయాడే! ఇప్పుడు, నూనూగు మీసంతో భలే హేండ్సమ్‌గా ఉన్నావురా? చాందిని కాస్త పెద్దదయి ఉంటేనా...." అన్నాను కన్నుకొడుతూ.

పదహారేళ్ళ రాహుల్ సిగ్గుపడుతూ "పో అత్తా" అన్నాడు.

అంతా కలిసి అన్నయ్యా వాళ్ళింటికి చేరుకున్నాం. పాతబస్తీగా పిలవబడే ఆ ప్రాంతములో అన్నయ్యగారింటి ఆతిధ్యం స్వీకరించి నాలుగురోజులు మా ఇంటి మారాము.

పిల్లవెధవలు ఇట్టే అడ్జస్ట్ అయిపోయారు. ఓ ఏడుపు ఏడుస్తారుకానీ వాళ్ళు తనేపు ఎడ్జస్ట్ కావడం!

రాహుల్ ఇల్లు సర్దడంలో చాలా పాత్ర వహించాడు. ఏది ఎక్కడ అమర్చాలో వాడికి బాగా తెలుసు. 'వీడిని పెళ్ళి చేసుకునే పిల్ల చాలా అదృష్టవంతురాలు' అనుకున్నాను. చాందినిని గురించి ఆలోచిస్తూ నవ్వాడు నా కొంగు పట్టుకుని వదిలేవాడుకాదు

* * *

మేమువచ్చి నాలుగు నెలలయింది. హైద్రాబాదు సికింద్రాబాదులలో ముఖ్యంగా మా చార్మినార్ ప్రాంతంలో కల్లోలం చెలరేగింది.

హిందువులకి ముసిమ్‌లకి మధ్య వైగంగణం ఇదని కొందరు అపి మరికొందరు అంటున్నారు. కారణం ఏదయితే ఏం కత్తి పోట్లు, రక్తప్రవహాలు

డా॥ పి. వి. కె. రావ్, B.A.
వైదికవిద్వాన్, వైద్యశిరోమణి, సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరము లేదు



హస్తప్రయోగం వలన నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము మొదలగు వ్యాధులకు ఆయుర్వేదచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు

రావూస్ క్లినిక్
టి. బి. రోడ్ 700- తెనాలి
ఫోన్ : 1010.

Suvarna Agencies Vijayawada



## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపువచ, మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోజనం, ఏకాక్షి నారికేళము, దక్షిణావర్త శంఖము అదృష్టమును కల్పించే శ్రేష్టమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**



## మీకు బేబి/బాబు కావాలా




ఆపరేషన్ ఇతర వెదేశీ చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు ఆనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష సంతానలేమి నివారణా నిపుణులు ఉచిత వివరములకు:

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం.**

రామాలయంవీధి తెనాలి—2. | 2వ లైను కెదారేశ్వరపేట విజయవాడ-


నాకు ఒడుపులో దేవినట్లనిపించింది. ఏమిటీ గొడవలు ఇవి ఎందువల్ల అవతరించాయి అందరూ మనుష్యులే! అందరిలోనూ చీమూ నెత్తురూ సమపాళ్ళలో ఉన్నాయి. కానీ మతం పేరిట ఈ గొడవలు జరగటం అమానుషంగా తోచింది నాకు.

బడులకి శెలవంటూ పిల్లలు బిలబిలమంటూ ఇలుచేరారు కర్ఫ్యూ విధించబడింది. కర్ఫ్యూ పాసులమీద ఉద్యోగస్తులు మాత్రం తప్పని సరిగా వెడుతున్నారు.

ఎవరూ ఇల్లువాటి బయటకీ అడుగు పెట్టడానికి లేదు- సి.ఆర్ పి.లు కాపలాగా తిరుగుతున్నారు. పిల్లలకి ఇదంతా వింతగా ఉంది. శెలవలైనా ఇరుగు పొరుగులతో గెంతడానికి లేదే అని విసుగ్గా ఉంది.

తలుపు తీయడానికి వీల్లేదని నిర్బంధించారు పోలీసులు.

మనుష్యులు బయటకి అడుగు పెడితేచాలు వారి ప్రాణానికి ముప్పులా తయారయ్యింది. ఎవరు ఎవరిని చంపుతున్నారో ఎవరికీ తెలియటం లేదు.

ఏమయినా మానవుడు తనతోటి మానవుడిని చంపుతున్నాడు తన సోదర భారతీయుడిని గాయపరుస్తున్నాడు.

ఈ గొడవంతా చూసి, ఈ రక్తపు ధారని చూసి కన్నీరు కారుస్తూ కుమిలిపోతున్నది ఒకరే!

ఆవిడ మన భారతమాత! ఆవిడ కన్నీళ్ళు కాల్వలు కట్టే స్థితికి రావడం దేశానికేమంత క్షేమదాయకం!

మాకు సీతు లేవు. కరంటు లేదు. కూరగాయలు లేవు. కర్ఫ్యూ సడలించిన సమయంలో బయటకి అడుగుపెడితే అన్ని వస్తువుల ధరలూ ఆకాశమార్గానే ఉన్నాయి. అయినా కొనక తప్పదుగా! అలాగే కొన్నాం! అలాగే తిన్నాం!



### తలబిరుసు

"మన కొత్త ఆఫీసర్‌కి తలబిరుసు లేదని ఎలా చెప్పగలవు?" అడిగాడు శ్యామ్, ప్రసాద్‌ని.

"బట్టతలకాబట్టి" ఠక్కున చెప్పాడు ప్రసాద్.

—కె. మహేష్‌కుమార్ (రాజమండ్రి)






### బ్యాట్

"మన మంత్రిగారికి క్రికెట్ పిచ్చా? మీటింగులకి కూడా క్రికెట్ బ్యాట్ తీసుకొస్తారు" అడిగాడు పీతాపతి, విద్యావతిని

"ఏం లేదు. ఉపన్యాసానికి చెప్పులు, గాజ్రుపడితే కాసుకోవడానికి" అన్నాడు విద్యావతి.

-ఆర్. శ్రీనివాసరావు (గుంటూరు)

ఓరోజు కర్ఫ్యూ సడలించిన సమయంలో గాకెట్‌లా దూసుకుని వచ్చాడు రాహుల్!

"అత్తా నీకేమయినా కావాలంటే చెప్పు ఎలాగా బయటికి వెడుతున్నాముగా తెస్తాను. అమ్మ వెళ్ళదని ఒకచేగోలనుకో! నేనేం పిల్లాడినా?" నవ్వుతూ అన్నాడువాడు. మగపిల్లాడు ఎప్పుడూ తనని పెద్దవాడిగా, హీరోగానే భావిస్తాడు.

"అలా అంటే ఎలా? భయం భయమే! జాగ్రత్తగా వెళ్ళిరా" అన్నాను.

అలా వెళ్ళిన రాహుల్ ప్రాణంతో ఇల్లు చేరలేదు. ఆ పసివాడిని ఎవరో అమానుషంగా పొడిచేసారు. ఎన్నో ఆశయాలని నింపుకున్న చారెడేసి కళ్ళతో పెదవిమీద పదాడుండే చిరునవ్వుతో, చీమకైనా అపకారం చేయని రాహుల్ హత్య చేయబడ్డాడు.

లేకలేక పుట్టాడు. వాడి తర్వాత ఇక పిల్లలు పుట్టరని వదినకి డాక్టర్ ఖచ్చితంగా చెప్పింది ఉన్న 'ఒక్కడూ చాల్లే' అని వాడిని కళ్ళలో పెట్టుకున్నారు.

అన్నా వదినలని ఎలా ఓదార్చాలో నాకర్ధం కాలేదు. కన్నీరాగని నేను వారి కన్నీళ్ళు ఎలా తుడవగలను?

మా ఇంటి దగ్గర ఆ విధంగా ఎందరు తల్లులు పుత్రశోకంతో కుమిలిపోతున్నారో ఎందరు పిల్లలు తండ్రులని పోగొట్టుకున్నారో నేను వర్ణించలేను. ఊరంతా కలిపితే అలాంటి సంఘటనలు ఇంకెన్నో!

అనగా ఎదురుచూస్తూ, ఆనందంగా ప గెత్తుకుంటూ హైద్రాబాదు చేరిన నేను చూసినది ఇది అని తలుచుకుంటే ఇప్పటికీ నా గుండెని ఎవరో పిండినట్లుంది.

అన్నా వదినల గాజుకళ్ళలో మార్పులేదు.

"ప్రతీ మనిషి తనలో తానొక క్రూర జంతువే" అన్నాడు ఫ్రెడెరిక్ ది గ్రేట్!

అది ఇక్కడ నర్తిస్తుందనిపించింది నాకు. ఇక్కడ హిందువులు, ముస్లిమ్‌లు అన్న తేడా లేదు. మానవులలో కల ఈ క్రూరమైన భావాలు కొద్దిగా కష్టపడి పెరిలించివేస్తే మానవుడు నిజంగా మహనీయుడే అనిపించింది.

ఇప్పుడిప్పుడే శ్మశాన వైరాగ్యం నుండి తేరుకుంటోంది పాతబస్తీ!

ఇప్పటికీ తలుచుకుంటే గుండె దడదడలాడిపోతోంది. రాహుల్ గుర్తొస్తున్నాడు. వాడిలాగ చనిపోయిన మరెందరో గుర్తొస్తున్నారు అలాంటి వారిని కన్నవాళ్ళు గుర్తొస్తున్నారు. అందరి కన్నతల్లి భారతిమాత గుర్తొస్తోంది.

నాకు ఈ ఆలోచనలన్నీ చుట్టేయడంతో కన్నీరాగలేదు. ఆ కన్నీటిగుండా దూరంగా చూస్తూ పరధ్యాన్నంగా కిటికీ దగ్గర నిలబడిన నన్ను చేతన్ కుదిపాడు.

"ఏమిటిరా?"

"తొలి ఏకాదశికదా ఇవాళ! మా ఫ్రెండ్ వాళ్ళమ్మ చెప్పింది" అన్నాడు.

"అయితే!"

"అప్పటినుండీ పండగలు మొదలటకదా"

నేను వాడి కళ్ళలోకి చూసాను. పండగలొస్తున్నాయన్న ఆనందం వల్ల కాబోలు వాడి కళ్ళలో పండువెన్నెల కనబడుతోంది. పండిగ సరదా, పిండివంటలు, కొత్త బట్టల మీద ఉత్సాహం ఈ వయసులో పిల్లలకి వివరితమేమో!

"నిజంగా ఇవాల్టి నుండీ వచ్చేవి అన్నలైన పండగలు కావురా, కానేకావురా!"

"క్రౌర్యాన్ని కాలితో నలిపేసి, భ్రాతృ భావాన్ని పెంపొందించుకుని, కులం, మతం అనే అడ్డుగోడలని కూల్చేసి, కొత్తభావాలతో, కోటి కోర్కెలతో, ఆనందకర ప్రాంతంలో పునాదివేసి, ఆ పునాదిమీద కట్టిన ఆశయాల మేడని ఊహించరా! నిజంగా ఆ రకమైన రోజు రావడానికి మీ తరం వాళ్ళు ప్రయత్నించాలిరా. నిజంగా ఆ రోజు వస్తే, భారతమాత హాయిగా, ఆహ్లాదంగా నవ్వితే ఆనాడురా మనకి పండగ వచ్చేది" అన్నాను ఆవేశంగా!

"ఏమిటమ్మా!" అయోమయంగా అడుగుతున్నాడు చేతన్.

నేను జవాబియ్యలేదు.

నా కళ్ళు నేను వర్ణించిన దృశ్యం మీదే కేంద్రీకృతమైనట్లుగా కలలు కంటున్నాయి. కలలో ఆ అందాల దృశ్యాన్ని ఆనందంగా చూస్తున్నాయి.

ఆ పండగ రోజు ఎప్పుడువస్తుందా అని ఆశగా ఎదురుచూస్తూ, ఆరోజు త్వరగాలో వచ్చి తీరుతుందని ఆశిస్తూ బొమ్మలా నిలబడిపోయాను.

✻

అంకితం: మతం పేరిట మానవత్వాన్నే మంట గలపక, కులం పేరిట క్రౌర్యపు పనులు చేయక, దేశ ప్రగతికి పునాదివేస్తూ, దేశాభ్యుదయాన్ని కళ్ళారా జూడాలని యత్నించే ప్రతి సోదర సోదరీ మణులకి ఈ కథ అంకితం.

రచయిత్రి


తెల్ల వెంట్రుకలు

...డె అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపులోనికి మారి స్థిరంగా వుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వృద్ధి చేస్తుంది మెదడుతో పనిచేసేవారికి వరప్రసాదిని. పూర్తి కోర్సు చికిత్సకు ధర రు. 30/- పోస్టేజి. ప్యాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించిన వెంటనే మచ్చల రంగులో మార్పు కన్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు ప్యాకెట్ పొందండి.

SHYAM AYURVED BHAVAN
P.O. KATRI SARAI (GAYA)





నరముల బలహీనత, ధాతుదౌర్బల్యము, వీర్యనష్టము, సుఖదాంపత్య జీవితమునకు ఉత్తమ చికిత్స, సుఖవాతీదులు, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ప్రతినెలా ఖమ్మం హోటల్ మయూరి (శేషమహల్ లాడ్జి)లో 23, 24, 25 తేదీల లోను వెల్లూరు అజంతా లాడ్జి ట్రంకురోడ్‌లో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

ఆశా క్లినిక్

విజయాటాకీసువద్ద విజయవాడ-2.